



# విభారె

తెలుగు దినపత్రిక

VIBHARE TELUGU DAILY





PUBLISHED FROM KURNOOL ఎడిటర్: ఆవుల విజయ భాస్కర రెడ్డి బుధవారం 30-08-2023 సంపుటి : 06 సంచిక : 04 పేజీలు : 8 వెల : రూ 3-00

# సీఎం జగన్‌తో నావికాదళ కమాండర్ భేటీ




అమరావతి,ఆగస్ట్29 : సీఎం క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని తూర్పు నావికా దళం ఫ్లాగ్ ఆఫీసర్ కమాండింగ్ ఇన్ ఛీఫ్, వైస్ అడ్మిరల్ రాజేష్ పెంధార్కర్ (ఏవీఎస్ఎమ్, విఎస్ఎమ్) మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల ఈఎన్‌సీ ఛీఫ్‌గా రాజేష్ పెంధార్కర్ బాధ్యతలు స్వీకరించారు. ఈ క్రమంలో మంగళవారం క్యాంప్ ఆఫీసులో సీఎం జగన్ తో రాజేష్ పెంధార్కర్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా సీఎం వైఎస్ జగన్ రాజేష్ పెంధార్కర్‌ను సన్మానించి, శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ప్రతిమ అందజేశారు. తూర్పు సముద్ర తీరంలో సముద్ర భద్రతకు సంబంధించి త ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కు వివరించారు వైస్ అడ్మిరల్ రాజేష్ పెంధార్కర్. తూర్పు నౌకాదళ కమాండ్ (ఈఎన్‌సీ) ఆధ్వర్యంలో వచ్చే ఫిబ్రవరిలో బహుపాక్షిక నావికా విన్యాసమైన మిలన్ 2024 కు విశాఖపట్నం నగరం ఆతిథ్యం ఇవ్వనుంది. 57 దేశాల నుంచి ప్రముఖులు, నౌకాదళాల భాగస్వామ్యం ఉంటుందని అంచనా, మిలన్ 2024 విశేషాలను సీఎం జగన్ తో పంచుకున్న వైస్ అడ్మిరల్, అడ్మినిస్ట్రేన్ అంశాలపై కూడా సమావేశంలో చర్చించారు. సీఎం వైఎస్ జగన్‌కు ఐఎన్ఎస్ విశాఖపట్నం షిప్ మోడల్‌ను బహుకరించారు కమాండింగ్ ఇన్ ఛీఫ్, వైస్ అడ్మిరల్ రాజేష్ పెంధార్కర్. ఈ సందర్భంగా నేవీ ఉన్నతాధికారులు కెప్టెన్ విఎస్‌సి రావు (సివిల్ మిలటరీ లైజన్ (అడ్వైజరీ), కెప్టెన్ రోహిత్ కట్టోజు, కమాండర్ వైకే కిషోర్, లెఫ్టినెంట్ సాయికృష్ణ సీఎం జగన్ ను కలిసిన వారిలో ఉన్నారు.

# అలాంటి వారి నుంచి భాషా వికాసాన్ని ఆశించలేం: పవన్



అమరావతి: తెలుగు భాషను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతని జనసేన అధినేత పవన్‌కల్యాణ్ అన్నారు. మన మాతృభాషను దూరం చేసేవిధంగా ఉన్న పాలకుల తీరు వల్ల కలిగే అనర్థాలను ప్రజలకు అర్థమయ్యేలా వివరించాల్సిన అవసరముందని ఆయన అభిప్రాయపడ్డారు.తెలుగు భాషాభివృద్ధికి విశేష కృషి చేసిన గిడుగు రామ్మూర్తి జయంతి సందర్భంగా పవన్ ఓ ప్రకటన విడుదల చేశారు. మాట్లాడే భాష, రాసే భాష ఒకటి కావాలని తపించి.. ఆ దిశగా వ్యావహారిక భాషోద్యవ ాన్ని నడిపిన గొప్ప వ్యక్తి గిడుగు రామ్మూర్తి అని పవన్ కొనియాడారు. తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా ఆయనకు సభక్తికంగా అంజలి ఘటిస్తున్నట్లు పేర్కొన్నారు. తెలుగుజాతి ఎన్నడూ గిడుగు రామ్మూర్తి సేవలను మరువకూడదని పవన్ పేర్కొన్నా రు. గ్రాంధిక భాషలో ఉన్న తెలుగు వచనాన్ని ప్రజల భాషలోకి తీసుకొచ్చి మన మాతృభాషకు జీవం పోశారని కొనియాడారు.తెలుగు భాష అభివృద్ధి కోసం ఏర్పాటైన ప్రభుత్వ విభాగాల పనితీరు గురించి ఎంత తక్కువ చెప్పుకొంటే అంత మంచిదని పవన్ అన్నారు. ప్రభుత్వం విడుదల చేసే ప్రకటనలు.. విద్యాశాఖ నుంచి వచ్చే ప్రకటనల్లో ఎన్ని అక్షరదోషాలు ఉంటున్నాయో తెలుస్తోందని చెప్పారు. అలాంటి వారి నుంచి భాషా వికాసాన్ని ఆశించలేమన్నారు. చిన్నారులు ఓనమాల నేర్చుకునే దశ నుంచే మన మాతృభాషను దూరం చేసేలా పాలకుల తీరు ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యావహారిక భాషోద్యమానికి మూల పురుషుడైన గిడుగు రామ్మూర్తి స్ఫూర్తిని తెలుగు భాషాభిమానులు, అధ్యాపకులు, సాహితీవేత్తలు అందిపుచ్చుకోవాలని పవన్ కోరారు.

# ఏపీకి ఉన్న అతిపెద్ద సమస్య జగనే: చంద్రబాబు



దిల్లీ: .)ఆంధ్రప్రదేశ్‌కు ఉన్న అతిపెద్ద సమస్య సీఎం జగనే అని తెదేపా అధినేత చంద్రబాబు విమర్శించారు. జగన్ ఓడిపోతేనే రాష్ట్రం బాగుపడుతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు.దిల్లీలో చంద్రబాబు మాట్లాడుతూ.. తెదేపా ఎప్పుడూ జాతీయ భావంతో ఉండే పార్టీ అని.. జాతీయ రాజకీయాలతో పార్టీకి ప్రత్యేక అనుబంధం ఉందన్నారు. ప్రత్యేక హోదా అంశంపై కేంద్రంతో విభేదించినట్లు చెప్పారు. మిగతా విషయాల్లో కేంద్రంతో ఎలాంటి భేదాభిప్రాయాలు లేవని వెల్లడించారు. ఈ విషయాన్ని గతంలో చాలాసార్లు చెప్పారని అన్నారు. విభజన గాయాలకంటే దారుణంగా జగన్ రాష్ట్రాన్ని నాశనం చేశారని చంద్రబాబు ధ్వజమెత్తారు."తెలంగాణలో ఒంటరిగానే పోటీకి వెళ్తాం. భాజపాతో కలిసి వెళ్లడానికి సమయం మించిపోయింది

# పేదలకు ఉచిత వైద్యమే ఎన్టీఆర్ ట్రస్ట్ లక్ష్యం: నారా భువనేశ్వరి



కుప్పం పట్టణం: ప్రతి పేదవాడికి ఉచితంగా నాణ్యమైన వైద్యం అందించాలనే లక్ష్యంతో ఎన్టీఆర్ ట్రస్ట్ ముందుకెళ్తోందని తెదేపా అధినేత చంద్రబాబు సతీమణి, ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి అన్నారు.చిత్తూరు జిల్లా కుప్పం ప్యాలెస్ రోడ్డులో ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 'ఎన్టీఆర్ సంజీవని' మెడికల్ క్లినిక్, సంచార ఆరోగ్య రథాన్ని ఆమె ప్రారంభించారు.తొలుత శ్రీ ప్రసన్న తిరుపతి గంగమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించారు. అనంతరం ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో భువనేశ్వరి పాల్గొన్నారు. పెద్ద బంగారు నత్తంలో మెగా వైద్య శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. ఆ తర్వాత రోడ్డుమార్గంలో శాంతిపురం మండలం శివపురం వద్ద నిర్మాణంలో ఉన్న సొంతింటి పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమాల్లో తెదేపా ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు, తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ పీఎస్ మునిరత్నం తదితరులు పాల్గొన్నారు.

# క్లాప్ మిత్ర కార్మికుల జీతాలు తక్షణమే చెల్లించాలి




కోసిగి, ఆగస్టు 29 (విభారె న్యూస్) క్లాప్ మిత్ర కార్మికుల పెండింగ్ లో ఉన్న వేతనాలను తక్షణమే చెల్లించాలని ఏఐటీయుసీ ఆధ్వర్యంలోఎంపీడీవో ఆఫీస్ ముందు ధర్నా చేశారు ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు భాస్కర్ యాదవ్ సిపిఐ మండల కార్యదర్శి గోపాల్ ఓంకార్ స్వామి ఏఐఎస్ఎఫ్ మంత్రాలయం తాలూకా అధ్యక్షుడు ఎస్. ఈరేష్ మాట్లాడుతూ క్లావ్ మిత్ర కార్మికులకు తో గ్రామాలలో చెత్త చెదారం మురికి కాలువలు వారితో పని చేయించుకుని 18 నెలల జీతాలు చెల్లించకుండా అధికారులు దాదాపు సంవత్సరాలు గడుస్తున్నా జీతాలు చెల్లించుకోకుండా కార్మికుల పొట్ట కొడుతున్నారని వారి మండిపడ్డారు కార్మికుల పరిస్థితి దయనీయంగా మారింది అన్నారు తక్షణమే కార్మికులకు జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు అలాగే అనేకసార్లు వినతిపత్రం అందించిన అధికారులు నిద్రపోతున్నారా అని అధికారులతో వాగ్వాదం చేశారు వివరణ. స్పందించిన అధికారులు నాలుగు ఐదు రోజుల్లోనే క్లప్ మిత్ర కార్మికుల జీతాలను చెల్లిస్తామని హామీ ఇచ్చారు జీతాలు చెల్లించకపోతే కార్మికుల ఆధ్వర్యంలో నిరాహార దీక్ష చేస్తామని అధికారులకు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో క్లబ్ మిత్ర కార్మికులు సిపిఐ నాయకులు ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు

# నాగార్జున వర్సిటీ స్నాతకోత్సవంలో పాల్గొన్న గవర్నర్ అబ్దుల్ నజీర్



గుంటూరు ఆచార్య నాగార్జున యూనివర్సిటీ 39, 40 స్నాతకోత్సవాలు మంగళవారం జరిగాయి. ఆంధ్రప్రదేశ్ గవర్నర్ జస్టిస్ అబ్దుల్‌నజీర్,ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ప్రొఫెసర్ హేమచంద్రారెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు పీహెచ్‌డీ స్కాలర్స్‌కు డాక్టరేట్ పట్టాలు, బంగారు పథకాలను గవర్నర్ అబ్దుల్ నజీర్ అందించారు. అలాగే.. ప్రముఖ రచయిత, రామన్ మెగసెసే అవార్డు గ్రహీత పాలగుమ్మి సాయినాథ్‌కు గౌరవ డాక్టరేట్ ను గవర్నర్ నజీర్ ప్రదానం చేశారు.

# కోసిగి బాయ్స్ హైస్కూలుకు ప్రతిభ అవార్డ్



కోసిగి ఆగస్టు 29(విభారె న్యూస్) ఆగస్టు 29 అనగా క్రీడా దినోత్సవం పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ప్రతిభ అవార్డ్స్. నందు కోసిగి బాయ్స్ హై స్కూల్ కు మూడవ స్థానం రావడం జరిగింది. ఈ ప్రతిభ అవార్డ్స్ కార్యక్రమంలో బాయ్స్ హై స్కూల్ హెచ్ఎం ఖలీల్ అహ్మద్ ను ఇటీవల కోసిగికి వచ్చిన జిల్లా విద్యాశాఖ అధికారి రంగారెడ్డి ఘనంగా శాలువా కప్పి మెమోంటో ఇచ్చి సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా హెమ్ ఎమ్ ఖలీల్ ఆహమ్మద్. సేవలను కొనియాడారు.ప్రతిభ అవార్డు అందుకున్న ఖలీల్ అమ్మద్ ను హైస్కూల్ సిబ్బంది.పూర్వపు విద్యార్థులు తదితరులు అభినందించారు.

# రైతులు ఆరుతడి పంటలను సాగు చేయాలి

## ఉప ముఖ్యమంత్రి అంజాద్ భాష

ఆళ్లగడ్డ ప్రతినిది ఆగస్టు 29 విభారె న్యూస్ :-ఈ సంవత్సరం వర్షాలు ఆసాజనకంగా లేకపోవడంతో రైతులను ఆరుతడి పంటలను సాగు చేయాలని సూచిస్తున్నామని ఉప ముఖ్యమంత్రి అంజద్ భాష అన్నారు. మంగళవారం ఆళ్లగడ్డ పట్టణంలో జిల్లా కలెక్టర్ మనజిర్ జిలాని సామున్, జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి ,ఎంపీ పోచ బ్రహ్మానందరెడ్డి, జల వనరుల శాఖ ప్రభుత్వ సలహాదారులు గంగుల ప్రభాకర్ రెడ్డి, శాసనసభ్యులు గంగుల బిజేంద్రారెడ్డి తో కలిసి నియోజకవర్గ అభివృద్ధిపై అధికారులతో కలిసి సమీక్ష నిర్వహించారు. సమావేశం అనంతరం విలేకరులతో మాట్లాడుతూ ఈ సంవత్సరం వర్షాలు ఆసాజనకంగా లేకపోవడంతో రైతులు వరి సాగు చేసేందుకు శ్రీశైలం డ్యాం నుంచి అవసరమైన నీటిని విడుదల చేయలేకపోతున్నామని ఉప ముఖ్యమంత్రి అన్నారు. శ్రీశైల నీటిమట్టం 854 అడుగులకు చేరడంతో నీటి విడుదల కష్టంగా మారిందన్నారు అందుకే రైతులు ఆరుతడి పంటలు సాగు చేయాలని సూచిస్తున్నామన్నారు. గత నాలుగేళ్లుగా వ్యవసాయానికి ఖరీఫ్, రబీ



మాట్లాడుతున్న ఉప ముఖ్యమంత్రి, రాష్ట్ర జలవనరుల శాఖ ప్రభుత్వ సలహాదారులు,శాసనసభ్యులు

సీజన్ లకు సమృద్ధిగా నీరు అందించడం జరిగిందన్నారు. ఈ సంవత్సరం వర్షాలు లేకపోవడంతోనే ఈ పరిస్థితులు వచ్చాయని రైతులు అర్థం చేసుకోవాలన్నారు. దేవుడు కనుకరించి వర్షాలు కురిపిస్తే పరిస్థితులు చక్కబడుతున్నారు. జల వనరుల శాఖ ప్రభుత్వ సలహాదారులు, మాజీ ఎమ్మెల్సీ గంగుల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ శ్రీశైలం జలాలపై తెలంగాణ రాష్ట్రానికి కూడా హక్కు ఉండడంతో వారు విద్యుత్ ఉత్పత్తి కోసం ఇష్టానుసారంగా నీటిని వినియోగిస్తున్నారు అన్నారు. విద్యుత్ ఉత్పత్తి కోసం తెలంగాణ రాష్ట్రం రోజుకు 17వేల క్యూసెక్కుల నీటిని వినియోగిస్తుందన్నారు. దీంతో ప్రాజెక్టు నీటిమట్టం 854 అడుగులకు చేరిందన్నారు. విద్యుత్ ఉత్పత్తి ఆపాలని తెలంగాణ ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ముందు చూపు వ్యవహరించి పోతిరెడ్డిపాడు ద్వారా నీటిని విడుదల చేయించారని ఆ నీటిని సద్వినియోగం చేసుకుంటున్నామని చెరువులు, కుంటలను నింపుకుంటున్నామని గంగుల ప్రభాకర్ రెడ్డి అన్నారు.

# సంపాదకీయం

బుధవారం 30-08-2023

## ట్రంప్ కు వివేక రామస్వామి టెన్షన్...

'భారతీయుల ప్రతిభ ఖండాంతరాలు దాటుతోంది. ప్రపంచ వ్యాప్తంగా పలు దేశాలకు భారతీయ సంతతి వ్యక్తులు నాయకత్వం వహిస్తున్నారు. పలు దిగ్గజ మల్టీ నేషనల్ కంపెనీలకు భారతీయులు సిఇఒలుగా వ్యవహరిస్తున్నారు. వచ్చే ఏడాది జరగబోయే అమెరికా అధ్యక్ష ఎన్నికల రిపబ్లికన్ పార్టీ నుంచి పోటీపడే అభ్యర్థుల కోసం తీవ్ర పోటీ నెలకుంది. మొత్తం ఆ పార్టీ నుంచి 8 మంది పోటీకి సిద్ధమవుతున్నారు. వీరిలో ఇద్దరు భారత సంతతికి చెందిన వ్యక్తులు ఉన్నారు. వీరిలో వ్యాపారవేత్త వివేక్ రామస్వామి దూసుకుపోతున్నారు. గతవారం ఎమెర్సన్ కాలేజీ వద్ద నిర్వహించిన పోలింగ్‌లో మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తర్వాతి స్థానంలో వివేక్ రామస్వామి నిలిచారు.భారత దేశాన్ని రెండు శతాబ్దాలు పాలించిన బ్రిటన్ లాంటి దేశానికి భారత సంతతికి చెందిన రుషి సునాక్ ప్రధాన మంత్రిగా పని చేస్తున్నారు. భారత సంతతికి చెందిన కమలా హారీస్ ఆ దేశ ఉపాధ్యక్షురాలిగా వ్యవహరిస్తున్న సంగతి తెలిసిందే. తాజాగా అధ్యక్ష ఎన్నికల్లో పోటీకి భారతీయులు ఉవ్విళ్ళూరుతున్నారు'. వచ్చే ఏడాది అమెరికాలో అధ్యక్ష ఎన్నికలు జరగనున్నాయి. ఇందుకోసం ఇప్పటికే అమెరికా అధ్యక్షుడు జో బైడెన్, మాజీ అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ మధ్య పోటీ కనిపిస్తోంది. ఇదే సమయంలో అమెరికా అధ్యక్షుడిగా పోటీ చేసే వారి జాబితాలో పలువురు భారతీయ -అమెరికన్ నేతల పేర్లు కూడా బయటకు వస్తున్నాయి. ట్రంప్‌పై రిపబ్లికన్ పార్టీ తరఫున భారతీయ అమెరికన్లు వివేక్ రామస్వామి,నిక్కీ హేలీ, హర్షవర్ధన్ సింగ్ పోటీ చేసేందుకు సిద్ధమవుతున్నారు. ప్రస్తుతం కొన్ని క్రిమినల్ కేసుల్లో చట్టపరమైన సవాళ్లు ఉన్నప్పటికీ ట్రంప్ నామినేషన్ రేసులో ముందంజలో ఉన్నారు. భారతీయ సంతతికి చెందిన రిపబ్లికన్ నాయకురాలు నిక్కీ హేలీ సౌత్ కరోలినాకు రెండు సార్లు గవర్నర్‌గా, ఐక్యరాజ్యసమితిలో అమెరికా మాజీ రాయబారిగా పని చేశారు. వరుసగా మూడో సారి అమెరికా అధ్యక్ష పదవికి పోటీ చేస్తున్న మూడో భారతీయ అమెరికన్ నిక్కీ హేలీ కావడం గమనార్హం. హేలీ తల్లిదండ్రులు అజిత్ సింగ్ రంధవా, రాజ్ కౌర్ రంధవా. వీరు 1960 లో పంజాబ్ నుంచి కెనడాకు, అక్కడి నుంచి అమెరికాకు వలస వచ్చారు. హేలీ 39 సంవత్సరాల వయసులో 2011లో తొలిసారిగా గవర్నర్‌గా పదవీ బాధ్యతలు స్వీకరించారు. అమెరికాలో అతి పిన్న వయసులో సౌత్ కరోలినాకు గవర్నర్‌గా పని చేసిన మహిళగా హేలీ చరిత్ర సృష్టించారు.భరత వంశీ హర్షవర్ధన్ సింగ్- ఏరోస్పేస్ ఇంజినీర్. అమెరికా అధ్యక్ష ఎన్నికల రేసులో భరత వంశీ హర్షవర్ధన్ సింగ్ కూడా చేరారు. ఏరోస్పేస్ ఇంజినీర్ హర్షవర్ధన్ తన జీవితాంతం రిపబ్లికన్‌గా కొనసాగుతానని ఒక వీడియోలో తెలిపారు. న్యూజెర్సీలో రిపబ్లికన్ పార్టీ సంప్రదాయవాద విభాగాన్ని పునరుద్ధరించడంలో సింగ్ కీలక పాత్ర పోషించారు. గత కొన్నేళ్లుగా చాలా మార్పులు వచ్చాయని సింగ్ ఓ వీడియోను విడుదల చేశారు. ఆ మార్పులను అధిగమించడానికి, అమెరికన్ విలువలను స్థాపించడానికి బలమైన నాయకత్వం అవసరమని, అందుకోసమే తాను అమెరికా అధ్యక్ష పదవికి రిపబ్లికన్ పార్టీ తరఫున పోటీ చేయాలని భావిస్తున్నట్లు చెప్పారు. 2017, 2021లో న్యూజెర్సీ గవర్నర్ పదవికి, 2018లో ప్రతినిధుల సభకు, 2020లో రిపబ్లికన్ ప్రైమరీలలో సెనేట్‌కు పోటీ చేసినా గెలవలేకపోయారు. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో భారతీయ సంతతికి చెందిన మరో వ్యక్తి పోటీకి సై అంటున్నారు. రిపబ్లికన్ నేత, ప్రముఖ వ్యాపారవేత్త వివేక్ రామస్వామి అధ్యక్ష ఎన్నికల్లో పోటీ చేయనున్నట్టు ప్రకటించారు. ఎన్నికల్లో తన పోటీ గురించి అధికారికంగా వెల్లడించారు.ఇప్పటికే భారత సంతతి మహిళ, రిపబ్లికన్ పార్టీ నిక్కీ హేలీ ఎన్నికల్లో పోటీపై తన మనసులో మాటను బయటపెట్టారు. ఆమె తర్వాత ఈ ప్రకటన చేసిన రెండో భారత సంతతి నేత వివేక్. 'అమెరికా ఆదర్శాలను పునరుద్ధరించేందుకు అధ్యక్ష ఎన్నికల్లో పోటీ చేయాలని నిర్ణయించుకున్నారు. భారత సంతతికి చెందిన వివేక్ రామస్వామి ఒహాయోలో 1985 ఆగస్టు 9న జన్మించారు. ఆయన వయస్సు 37 ఏళ్లు. రామస్వామి తల్లిదండ్రులు కేరళకు చెందినవారు. సోషల్ మీడియాలో తనను తాను క్యాపిటలిస్ట్, సిటిజెన్‌గా రామస్వామి అభివర్ణించుకుంటారు. హార్వర్డ్, యేల్ యూనివర్సిటీల్లో విద్యాభ్యాసం చేశారు. 2014లో రోవాంట్ సైన్సెస్ బయోటెక్ సంస్థను స్థాపించి రామస్వామి పలు వ్యాధులకు ఔషధాలను రూపొందించారు. ఎఫ్‌డిఎ అనుమతితో క్లినికల్ ట్రయల్స్ నిర్వహించి అందుబాటులోకి తెచ్చారు. లింక్డిన్ ప్రొఫైల్ ప్రకారం గత ఏడాది ఆయన స్ట్రైవ్ అసెట్ మేనేజ్‌మెంట్‌ను స్థాపించారు. దీని ద్వారా అమెరికన్ ఆర్థిక వ్యవస్థను నడిపిస్తోన్న కీలక సంస్థల్లోని పౌరుల గొంతుకను వినిపించేందుకు కృషి చేస్తున్నారు.2016లో ఫోర్బ్స్ గణాంకాల ప్రకారం ఆయన ఆస్తుల విలువ 600 మిలియన్ డాలర్లు. దీంతో 40 ఏళ్లలోపు వయసున్న సంపన్నుల్లో ఒకరిగా గుర్తింపు పొందారు. నిక్కీ హేలీ, ట్రంప్‌తో పాటు ఫ్లోరిడా గవర్నర్ రాన్ డెసాంటిస్, ట్రంప్ హయాంలో ఉపాధ్యక్షుడిగా పని చేసిన మైక్ పెన్స్ తదితరులు రిపబ్లిక్ పార్టీ తరఫున అధ్యక్ష అభ్యర్థి రేసులో ఉండనున్నారు. తాజాగా ఆ జాబితాలో వివేక్ రామస్వామి చేరారు. వచ్చే ఏడాది జరగబోయే అమెరికా అధ్యక్ష ఎన్నికల కోసం రిపబ్లికన్ పార్టీ తరఫున పోటీపడే అభ్యర్థుల్లో భారత సంతతికి చెందిన వ్యాపారవేత్త వివేక్ రామస్వామి దూసుకుపోతున్నారు. ర్యాలీలు, ఫండ్ రైజింగ్, డిబేట్‌లను నిర్వహిస్తూ మద్దతు కూడగడుతున్నారు. తాజాగా ఎమర్సన్ కాలేజీ వద్ద నిర్వహించిన పోలింగ్‌లో మాజీ అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ 56% ఓట్లతో మొదటి స్థానంలో నిలవగా, రిపబ్లికన్ అధ్యక్ష అభ్యర్థులుగా నిలిచిన డేశాంటిస్, రామస్వామిలు 10% చొప్పున సంయుక్తంగా రెండో స్థానంలో నిలిచారు. రామస్వామి మద్దతుదారుల్లో అత్యధికులు (దాదాపు సగం మంది) ఆయనకే ఓటు వేస్తామని గట్టిగా చెబుతుండగా, డేశాంటిస్ మద్దతుదారుల్లో మాత్రం తడబాటు కనిపిస్తోంది. పోస్ట్ గ్రాడ్యుయేట్ ఓటర్లు, 35 ఏళ్ల లోపు వయసున్న వారి మద్దతు కూడగట్టడంలో వివేక్ రామస్వామి పురోగతి సాధిస్తున్నట్టు ఎమర్సన్ కాలేజ్ పోలింగ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ స్పెన్సర్ కింబల్ పేర్కొన్నారు. ట్రంప్ మొదటి స్థానంలో కొనసాగుతున్నప్పటికీ ఆయనపై ఉన్న కేసుల దృష్ట్యా రెండో స్థానంలో దూసుకుపోతున్న రామస్వామికే ఎక్కువగా అవకాశాలు కనిపిస్తున్నాయి. డెమొక్రాటిక్ పార్టీ అభ్యర్థి జో బైడెన్‌పై పోటీలో నిలిచే అవకాశం ఆయనకే ఉంటుందని భావిస్తున్నారు. సౌత్ కరోలినా మాజీ గవర్నర్ నిక్కీ హేలీ, హర్షవర్ధన్ సింగ్‌లతో సహా వివేక్ రామస్వామి వచ్చే వారం మొదటి రిపబ్లికన్ ప్రైమరీ డిబేట్‌లో పాల్గొనే అవకాశాలు స్పష్టంగా ఉన్నాయి.

## పత్తి మిరప లో పిందె రాల కుండ అవగహన కల్పించిన శాస్త్రవేత్త యన్ రమేష్ నాయక్





పెద్దకడబూరు ఆగష్టు 29: ౧ (విభారె న్యూస్)పెద్దకడబూరు మండల వ్యవసాయ అధికారి యం. వర ప్రసాద్ బనవాసి కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డా. యన్. రమేష్ నాయక్ కలిసి పత్తి, మిరప, ఉల్లి తదితర పంటలపై ఆశించు చీడపిడలపై రైతులకు అవగాహన కల్పించుటకు నౌలెకల్, బసలదొడ్డి, గ్రామాలలో క్షేత్ర సందర్శన జరిపారు. వారు మాట్లాడుతూ మిరపలో పైముడత, ఎండు తెగులు, వేరుపురుగు, జెమిని వైరస్ గమనించటం జరిగిందని, అలాగే ప్రత్తి పంటలో పూత మరియు పిందె రాలటం, గులాబిరంగు పురుగు ఉనికిని గమనించటం జరిగిందని తగిన జాగ్రత్తలు పాటించాలన్నారు. మిరప పంటలొ పైముడత, క్రింద ముడత నివారణకు ఎకరానికి స్పైరొమేసిఫిన్ ఏ 160 మి.లీ లేదా క్లో?రొఫెనాపైర్ ఏ 400 మి.లీ పిచికారి చేయాలన్నారు ఎండు తెగులు× నివారణకు ఎకరానికి 4కిలోల చెప్పున ట్రైకోడెర్మా మరియు సూడోమోనస్ ను 100 కిలోల పశువుల ఎరువులో కలిపి పొలమంతా వేదచల్లానని తెలిపారు.వేరుపురుగు నివారణకు ఎనిమిది కిలోల క్లోరిపైరిఫాస్ 10 జి గుళికలను చల్లుకొని తరువాత నీళ్లు పెట్టాలన్నారు. జెమినీ వైరస్ సోకిన మొక్కలను తీసి వేయాలన్నారు. వైరస్ కారకమైన తెల్లదోమను నివారించేందుకు ఏసీ?ఫేట్ ఎకరాకు 300 చెప్పున పిచికారి చేయాలన్నారు. మందులతో పాటు సమగ్ర సస్యరక్షణ పద్ధతులైన కంచె పంట, ఎరపంట, జిగురు అట్టలవాడకం తప్పనిసరి అని తెలిపారు ప్రత్తి పంటలో పూత మరియు పిందెలు రాలకుండా లీటరునీటికి 10 గ్రాముల 13.0.45, 3 గ్రాముల ఫార్ములా ఫోర్ మరియు ప్లానోఫిక్స్ ( 4.5 లీటరు నీటికి 1 మి. లీ ) గులాబీ రంగు పురుగు నివారణకు ఎకరకి 10 లింగాకర్షికబుట్టలను అమరుచుకోవాలని , మూడు రోజులు వరుసగా ఎనిమిది పురుగులు గమనించినపుడు సిఫార్సు చేసిన మందులు పిచికారి చేసుకోవాలి అని తెలిపారు అంతే కాకుండా బెట్ట పరిస్థితులలో లీటరు నీటికి 10 గ్రాముల 13.0.45 లేదా 10 గ్రాముల యూరియా పిచికారి చేసుకొని పరిస్థితి అలాగే కొనసాగితే 5 రోజుల వ్యవదిలో మళ్ళీ పిచికారి చెయాలని అన్నారు

## శ్రావణ మంగళవారంను పురస్కరించుకుని శ్రీ సుంకులమ్మ అవ్వకు ప్రత్యేక పూజలు.



ఎమ్మిగనూరు ఆగస్టు 29 విభారె న్యూస్.పట్టణంలోని మెయిన్ బజార్ లో వెలిసిన శ్రీ సుంకులమ్మ అవ్వకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రాతః కాలంలోనే అమ్మవారికి అభిషేకం, అర్చన చేసి, పూల అలంకరణ చేసి, నిమ్మకాయల మాల వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.శ్రావణ మంగళవారంను పురస్కరించుకొని అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు విరివిగా పాల్గొన్నారు. తమ తమ యొక్క మొక్కులను తీర్చుకున్నారు. ఒడి బియ్యం సమర్పించారు. అనంతరం అమ్మవారికి మహా మంగళహారతి నిర్వహించారు. తదుపరి భక్తులు తీర్థప్రసాదాలను స్వీకరించి అమ్మవారి కృపకు పాత్రులయ్యారు..

## ఇసుక అక్రమరవాణా సత్యాగ్రహంలో పాల్గొన్న నరవ రమా కాంత్ రెడ్డి

రాష్ట్రంలో ఇసుక మాఫియా తో వేల కోట్లు దోచుకున్న ఏకైక పార్టీ వైసీపి
ఇసుక సత్యాగ్రహం కార్యక్రమంలో తెదేపా ఇన్ చార్జ్ లు మంత్రాలయం ఇన్ చార్జ్ పాలకుర్తి తిక్కారెడ్డి, ఆదోని ఇన్ చార్జ్ మీనాక్షి నాయుడు, ఎమిగనూరు ఇన్ చార్జ్ బివి జయనాగేశ్వర్ రెడ్డి, పత్తికొండ ఇన్ చార్జ్ కెయి శ్యామ్ బాబు





పెద్దకడబూరు ఆగష్టు 29 : ౧ ( విభారె న్యూస్) పెద్దకడబూరు మండలము తెలుగు రైతు రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంత్ రెడ్డి,మంత్రాలయం నియోజకవర్గం కౌతాళం మండలం లోని గుడికంబాలి గ్రామంలో ఇసుక రీచ్ దగ్గర ఇసుక అక్రమ రవాణా కు వ్యతిరేకంగా స్థానిక ఇసుక రీచ్ ల దగ్గరికి వెళ్లి అక్కడ జరుగుతున్న ఇసుక అక్రమ రవాణాపై ప్రభుత్వాన్ని నిలదీశారు మంత్రాలయం నియోజకవర్గం కౌతాళం మండలం గుడికంబాల గ్రామంలో ఇసుక రీచ్ దగ్గర మంత్రాలయం నియోజకవర్గం తెలుగు దేశం పార్టీ ఇన్ చార్జ్ పాలకుర్తి తిక్కారెడ్డి అధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆదోని నియోజకవర్గం ఇన్ చార్జ్ మీనాక్షి నాయుడు, ఎమ్మిగనూరు నియోజకవర్గం ఇన్ చార్జ్ బి వి జయ నాగేశ్వర్ రెడ్డి,పత్తికొండ నియోజకవర్గం ఇన్ చార్జ్ కెయి శ్యామ్ బాబు,పరిశీలకులు శ్రీమతి శివబాల, సబితమ్మ,పాల్గొని వారు మాట్లాడుతూ ఈ జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి రాకముందు కొత్త ఇసుక పాలసీ అంటూ ప్రజల్ని మభ్యపెట్టి అధికారంలోకి రాగానే ఇసుక ని దొరక్కుండా చేసి భవన నిర్మాణ కార్మికులకు ఉపాధి లేకుండా చేయడం వల్ల తత్సంబంధిత కార్మికులు ఆత్మహత్యలకు పాల్పడడం జరిగిందని ఆ తర్వాత ఎక్కడికక్కడ ఇసుక రీచ్ లను నెలకొల్పి ఆయా స్థానిక ఎమ్మెల్యేలు వైసీపీ నాయకులు ఇసుకను అక్రమంగా పక్క రాష్ట్రాలకు తరలిస్తూ భారీగా ప్రజాధనాన్ని దోచుకుంటున్నారని తద్వారా ప్రజాధనం దోపిడీకి గురి కావడమే కాకుండా ప్రజలకు ఇసుక అనేది దొరక్కుండా చేస్తున్నారని ఇలాంటి విధానంలపై ముఖ్యమంత్రి గారు వెంటనే స్పందించి ఇసుక అక్రమ రవాణాపై విచారణ చేపట్టాలని కోరారు అంతేకాకుండా ఈసారి తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే మునుపటిలాగే అందరికీ సరళంగా ఇసుక దొరికే విధానాన్ని కొనసాగిస్తామని చెప్పారు అనంతరం అక్రమ ఇసుక రవాణా చేస్తూన్న వారిపై చర్యలు తీసుకోవాలని కౌతాళం యస్ ఐ కు పిర్యాదు చేశారు. రానున్న రోజుల్లో తెలుగు దేశం పార్టీ అధికారం లోకి వస్తుంది అని రాష్ట్ర భవిష్యత్తు చంద్రబాబు నాయుడు గారు తోనే సాధ్యం అని వారు అన్నారు ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి పాలకుర్తి శ్రీనివాస్ రెడ్డి,తెలుగు రైతు రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంత్ రెడ్డి, తెలుగు యువత కర్నూలు జిల్లా ప్రదాన కార్యదర్శి పాలకుర్తి దివాకర్ రెడ్డి, తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి అడివప్ప గౌడ్, టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు చెన్నబసప్ప దేని, తెలుగు రైతు జిల్లా ప్రదాన కార్యదర్శి వెంకటపతి రాజు, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి కోట్రేష్ గౌడ్,కోసిగి మండలం కన్వీనర్ జ్ఞానేష్, బిసి సీనియర్ నాయకులు వక్రాని వెంకటేశ్వర్లు, నాడిగేని అయ్యన్న,నాడిగేని రంగన్న, చావిడి వెంకటేశ్వర్లు,రమేష్ గౌడ్, బిసి సాధికార రాష్ట్ర సభ్యులు కురువ మల్లికార్జున, బిసి సెల్ నియోజకవర్గం అధ్యక్షులు మాధవరం అమర్నత్ రెడ్డి, క్రిష్ణ మోహన్ రెడ్డి,వాణిజ్య విభాగం జిల్లా ఉపాధ్యక్షులు భరద్వాజ్ శేట్ట,తెలుగు యువత జిల్లా మీడియా కోర్డినేటర్ విజయ రామిరెడ్డి,నాడిగేని మహదేవ్,పవన్ కూమర్ రెడ్డి, చిన్న భూంపల్లి మాజీ సర్పంచ్ నరసింహులు, జంపాపురం మాజీ సర్పంచ్ క్రిష్ణ రెడ్డి,ఆర్ టి యస్ ప్రోగ్రామ్ కోర్డినేటర్ దశరధిరాముడు, టి యన్ యస్ ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి చూడి శివమూర్తి, బిసి సెల్ జిల్లా కార్యదర్శి కురుగోడు,మైనారిటీ నియోజకవర్గం అధ్యక్షులు టిపుసుల్తాన్, జిల్లా కార్యదర్శి రహ్మాన్,వగరూరు అబ్దుల్ సాబ్, డాక్టర్ సెల్ అధ్యక్షులు రాజానంద్,బెళగల్ ప్రభాకర్ రెడ్డి, సర్పంచ్ రామయ్య, యస్ సి సెల్ నాయకులు విజయకుమార్, రాజాబాబు,బోగ్గుల నరసన్న,సురేంద్ర, యం పి టి సి సభ్యులు రాజు,ఉరుకుందప్ప, దేవన్న, ఐ టిడిపి బృందం సల్మాన్ రాజు,మంజునాత్ దేని, నీలకంఠ,ఉసేని,చిదానంద, నాగేష్,హనుమంతు, నాలుగు మండలాలు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## జాతీయ క్రీడా దినోత్సవ చెస్ పోటీలు ప్రారంభం

నంద్యాల మా ప్రతినిధి ఆగష్టు 29 విభారె న్యూస్ :-మంగళవారం జాతీయ క్రీడా దినోత్సవం పురస్కరించుకుని నంద్యాల జిల్లా చెస్ సంఘం ఆధ్వర్యంలో రామకృష్ణ డిగ్రీ కళాశాల వివేకానంద ఆడిటోరియంలో జిల్లా స్థాయి చెస్ టోర్నమెంట్ మరియు ఎంపిక పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా నంద్యాల జిల్లా చెస్ సంఘం అధ్యక్షులు డాక్టర్ జి రవికృష్ణ అధ్యక్షతన జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో రామకృష్ణ విద్యా సంస్థల అధినేత మరియు జిల్లా చెస్ సంఘం చైర్మన్ డాక్టర్ రామకృష్ణారెడ్డి, ఆర్ఎస్ఎస్ ప్రముఖ నాయకులు శ్రీనాథ్ అతిధులుగా పాల్గొని ప్రసంగించారు. డాక్టర్ జి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా జిల్లా స్థాయి చెస్ పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. తమ సహకారం నిరంతరం అందజేస్తామని తెలిపారు. డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ పోటీలలో గెలుపొందిన వారు వచ్చే నెలలో నంద్యాలలో జరగబోయే రాష్ట్రస్థాయి ర్యాంకింగ్ టోర్నమెంట్లో పాల్గొనే నంద్యాల జిల్లా జట్టులో ఉంటారని తెలిపారు. ఆర్ఎస్ఎస్ నాయకులు శ్రీనాథ్ మాట్లాడుతూ చదరంగం మేధోసంపత్తికి సంబంధించిన క్రీడ అని అన్నారు. చదరంగం భారతదేశంలోనే కొట్టడం భారతీయుల మేధాసంపత్తికి నిదర్శనం అని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర చెస్ సంఘం సంయుక్త కార్యదర్శి రామసుబ్బారెడ్డి,లయన్స్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు పి.వీ సుధాకర్ రెడ్డి, సోమేశుల నాగరాజు, ఉపాధ్యక్షులు కూరా ప్రసాద్, ఆర్ఎస్ఎస్ జిల్లా నాయకులు శ్రీనివాస్ , క్రీడాకారుల తల్లిదండ్రులు కోచ్ లు పాల్గొన్నారు. నంద్యాల జిల్లా నలుమూలల ఇంటి దాదాపు 200 మంది పైగా చదరంగం క్రీడాకారులు వివిధ వయసు కేటగిరీలో జరిగిన పోటీలలో పాల్గొన్నారు.



## గురు రాజ లోఘనంగా తెలుగు భాషా దినోత్సవ వేడుకలు

నంద్యాల మా ప్రతినిధి ఆగష్టు 29 విభారె న్యూస్ :- నంద్యాల పట్టణం ఎన్జీవో కాలనీ నందుగల శ్రీ గురుగాజ ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు తెలుగు భాషా దినోత్సవవేడుకలు ఘనంగా నిర్వహించినట్లుగా డైరెక్టర్ షేక్షావలి రెడ్డి గారు తెలిపారు వాడుక భాష యోధుడు వ్యవహారిక భాష పితామహుడు శ్రీ గిడుగు వెంకట రామమూర్తి పంతులు గారి జయంతిని పురస్కరించుకొని పాఠశాల ఆవరణలో తెలుగు భాషా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాము. విద్యార్థులలో భాషాభిరుచిని, సృజనాత్మకతను వెలికి తీయడానికి అంతర్ పాఠశాలలో భాగంగా జూనియర్స్ విభాగంలో లేఖారచన, సీనియర్స్ భాగంలో కవితా రచన పోటీలో నిర్వహించడమైనది. అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు రామాయణం భాగవతం పంచతంత్రం విద్యార్థి కల్పవృక్షం పుస్తకాలను డైరెక్టర్ షేక్షావలి రెడ్డి గారు బహుమతులు అందజేసి విద్యార్థుల ప్రతిభాపాటవాలను ప్రశంసించారు. తెలుగు తల్లి చిత్రపటానికి పూలమాలవేసి వందన సమర్పణ గావించారు.



## విశాఖ పెందుర్తిలో ఘోర రోడ్డు ప్రమాదం

విశాఖపట్నం పెందుర్తిలో జరిగిన రోడ ?డు ప్రమాదంలో ఒకరు మృతి చెందారు. ముందు వెళ్తున్న వ్యాన్ ని గుద్దడంతో కారు డ్రైవర్ సూర్య భగవాన్ (28) మృతి చెందాడు. నబ్బవరం నుండి పెందుర్తి వైపు వెళ్తున్న కారు ఐ సర్ వ్యాన్ ను గుద్దడంతో కారులో ఉ న్న ఒకరు మృతి చెందగా మిగతా నలుగురులో ఒకరి పరిస్థితి విషమంగా ఉంది. గాయపడిన నలుగురిని హాస్పిటల్ కు తరలింపు ప్రమాదానికి అతివేగమే కారణంగా పోలీసులు అనుమానిస్తున్నారు.

### మూడవ రోజు కొనసాగిన ఎస్సై అభ్యర్థుల ఈవెంట్స్

కర్నూలు,ఆగస్ట్ 29 పోలీసు నియామక ప్రక్రియలో భాగంగా రాయలసీమ జోన్ కు సంబంధించి ఎస్సై ఉద్యోగాల ప్రాథమిక రాత పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులకు కర్నూలు ంఖూఖ 2 వ బెటాలియన్ లో మూడవ రోజు దేహదారుఢ్య పరీక్షలు ప్రశాంతం గా జరిగాయి.ఈ రోజు 800 మంది అభ్యర్దులను పిలిచారు.కాని 541మంది అభ్యర్దులు హాజర య్యారు. ఎస్సై మెయిన్స్ ఫైనల్ పరీక్ష కు ఈ రోజు 383 మంది ఎంపికయ్యారు. కర్నూలు రేంజ్ డిఐజి ఎస్. సెంథిల్ కుమార్, జిల్లా ఎస్పీ జి. కృష్ణకాంత్ దేహదా రుఢ్య సామర్థ్య పరీక్షలను పర్యవేక్షిం చారు. దేహదారుఢ్య పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులు వెరిఫికేషన్ కోసం ఖచ్చితంగా ఒరిజినల్ ధ్రువపత్రాలతో హాజరు కావాలని, లేటెస్ట్ కుల ధృవీకరణ సర్టిఫికెట్ , క్రిమిలేయర్ సర్టిఫికెట్ , ఆధార్, అడ్మిట్ కార్డు, స్టడీ, మార్కులిస్టులు, అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్స్ మరియు జిరాక్స్ సర్టిఫికెట్లు ( గెజిటెడ్ సంతకంతో ) తప్పనిసరిగా తీసుకుని రావలెనని జిల్లా ఎస్పీ జి. కృష్ణకాంత్ తెలిపారు.

## గత ఏడాది ఐదు లక్షల ఉద్యోగాలిచ్చాం

విశాఖపట్నం కేంద్ర ప్రభుత్వం గత ఏడాది ఐదు లక్షలకు పైగా ఉద్యోగాలు కల్పిం చినట్టు కేంద్ర పునరుత్పాదక ఇంధన వనరులు, ఎరువులు, రసాయనాల శాఖ సహాయ మంత్రి భగవంత్ కుభా తెలిపారు. రోజ్‌గార్ మేళాను విశాఖ నగరంలోని సాలిగ్రామపురంలోని గల సాగరమాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజ రైన ఆయన మాట్లాడుతూ విశాఖ పట్నంతో సహా దేశవ్యాప్తంగా 45 ప్రాంతాల్లో నిర్వహించిన రోజ్‌గార్ మేళాలో 51,106 మందికి సెంట్రల్ ఆర్మ్‌డ్ పోలీస్ శాఖలో ఉద్యోగాలు ఇస్తూ లెటర్లు అందించినట్టు చెప్పారు. వచ్చే ఏడాది మే నెలకు పది లక్షల ఉ ద్యోగాలు అందించాలని లక్ష్యంగా పేర్కొన్నారు. ప్రధాని మోదీ ప్రభుత్వ పాలనలో నిరుద్యోగ యువత ప్రతి భకు, నైపుణ్యానికి తగ్గ ఉద్యోగావకా శాలు కచ్చితంగా లభిస్తాయన్నారు. అనంతరం అభ్యర్థులకు కేంద్ర మంతి నియామక పత్రాలు అందజేశారు.

### కలెక్టర్ ను కలిసిన ఎమ్మెల్యే బ్రహ్మ నాయుడు జీవి అంజనేయులుపై పిర్యాదు

పల్నాడు పల్నాడు జిల్లా నరసరావుపేట పట్టణంలోని జిల్లా కలెక్టర్ కార్యాలయం లో వినుకొండ శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు, మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు చేసిన భూ ఆక్రమణల పై జిల్లా కలెక్టర్ కి ఆధారాలతో సహా నివేదికను ఇచ్చారు. జివి ఆంజనేయులు పై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ను కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, కలెక్టర్ సానుకూ లంగా స్పందించి ఈ విషయం పై కమిటీ ని ఏర్పాటు చేసి, ఆక్రమణలకు గురైన భూములను తిరిగి స్వాధీనం చేసుకుం టామని అన్నారని తెలియజేశారు.

# వ్యూహకర్తలపైనే పార్టీల గురి

విజయవాడ, ఆగస్టు 29,ఎన్నిక ఏదైనా వ్యూహం ఉండాల్సిందే.. నిర్ణయం ఏదైనా తుది నివేదిక ఇవ్వాల్సిందే.. జననాడిని, నేతల చూపును ఎప్పటికప్పుడు పసిగట్టే ఆ షాడో టీమ్‌లు రాజకీయాల్లో ఇప్పుడు రాజకీయాల్లో కీలకంగా మారాయి. ఏపీలో కూడా ఆ టీమ్‌లు ఇచ్చిన నివేదికలే పార్టీల అధినేతలకు ఫైనల్ రిపోర్ట్.. అందుకే అందుకే ఆ టీమ్‌లకు అంతటి ప్రాధాన్యత నెలకొంది. అయితే, ఏపీలో ఎన్నిక ఏదైనా గెలుపు వైఎస్సార్సీపీదే.. కనీవినీ ఎరుగని స్థాయిలో సీట్లు సాధించి రికార్డ్ సృష్టించింది జగన్ నేతృత్వంలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ.. ఇంతటి ఘన విజయం సాధించడం వెనుక ఎవరి స్ట్రాటజీ ఉందో అందరికీ తెలుసు.. అదే ప్రశాంత్ కిషోర్ టీమ్.. వైసీపీ నేతలకు కొన్నేళ్లుగా వెనకుండి విజయాలు అందిస్తోంది.. పీకే టీం వ్యూహాలతోనే వైఎస్సార్ కాంగ్రెస్‌కు భారీ మెజారిటీ లభించిందని పేర్కొంటుంటారు. అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా ఎప్పటికప్పుడు వ్యహాలతో ముందుకు వెళ్తూ ప్రభుత్వానికి బలంగా మారింది పీకే టీం.. గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం అనేది ప్రశాంత్ కిషోర్ ఆలోచనగానే చెప్తున్నారు. పూర్తి స్థాయిలో పార్టీ కేడర్ ప్రజల్లో ఉండటం,ప్రతి గడపనూ టచ్ చేయడం ద్వారా ప్రజల్లో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకునేలా చేశారు. అంతేకాదు ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాలపై స్వయంగా ఎమ్మెల్యేలు,ఇంచార్జిలు వెళ్లి తెలుసుకోవడం ద్వారా ప్రజల్లో సంతృప్తి స్థాయి పెరిగిందని వైసీపీ నేతలు చెబుతున్నారు. అంతేకాదు ఎమ్మెల్యేలు, ఇన్చార్జిలతో నియోజకవర్గానికి ప్రత్యేకంగా ఒక్కో టీంని ఏర్పాటు చేయడం, స్థానిక నేతలపై ఎప్పటికప్పుడు అధిష్టానానికి నివేదికలు ఇస్తున్నారు ప్రశాంత్ కిషోర్ టీం.. రెండు మూడు

### పీకే వర్సెస్ రాబిన్ సింగ్

నెలలకోసారి పీకే టీం ఇచ్చే నివేదికలను సీఎం జగన్ స్వయంగా నేతల ముందు ఉంచుతున్నారు. ప్రభుత్వంపై వ్యతిరేకత ఉందా? స్థానిక నేతలపై ఎలాంటి అభిప్రాయం ఉంది అనేది సీఎంకు అందిస్తున్నారు. అయితే వైసీపీకి ఇంత మంచి పేరు తీసుకురావడంలో కీలకపాత్ర పోషిస్తున్న ప్రశాంత్ కిషోర్ వచ్చే ఎన్నికలకు టీడీపీకి పని చేయనున్నారని ఈ మధ్య బాగా ప్రచారం జరిగింది. చంద్రబాబును కూడా ప్రశాంత్ కిషోర్ కలిసినట్లు టీడీపీ వర్గాలు చెప్పుకొచ్చాయి. అయితే, ఈ విషయంలో మళ్లీ చంద్రబాబు వెనక్కి తగ్గారని తెలిసింది.వైఎస్సార్ సీపీకి పీకే టీం వెనక ఉండి నడిపిస్తున్నట్లుగానే.. తెలుగుదేశం పార్టీ కూడా రెండేళ్ల క్రితం ఓ స్ట్రాటజీ టీమ్ ను ఏర్పాటు చేసుకుంది. గతంలో ప్రశాంత్ కిశోర్ టీంలో పనిచేసిన సీనియర్ స్ట్రాటజిస్ట్ రాబిన్ సింగ్ తెలుగుదేశం పార్టీకి ప్రస్తుతం వర్క్ చేస్తున్నారు. రాబిన్ సింగ్ టీం ఇచ్చే రిపోర్ట్స్ ఆధారంగా టీడీపీ ఎప్పటికప్పుడు తన కార్యక్రమాలు రూపొందించుకుంటుంది. అయితే, ప్రశాంత్ కిషోర్ టీం ను తన వైపుకు తిప్పుకొనేందుకు చంద్రబాబు ప్రయత్నాలు చేసినట్లు తెలిసింది. పీకే తో ఒకసారి సమావేశం కూడా జరిగినట్లు చెబుతున్నారు. త్వరలోనే వైసీపీకి పీకే గుడ్ బై చెబుతారని కూడా విస్తృతంగా ప్రచారం జరిగింది. అయితే, తాజాగా ప్రశాంత్ కిషోర్‌ను తాము తీసుకోవడం లేదని టీడీపీ వర్గాలు చెబుతున్నాయి. ఇప్పటికే రాబిన్ శర్మ టీం పని చేస్తుండటం, కొత్తగా పీకే టీంను తీసుకోవడం ద్వారా చాలా సమీకరణాలు మారిపోయే ఛాన్స్ ఉ ందని సీనియర్లు చెప్పడంతో చంద్రబాబు ఈ నిర్ణయాన్ని విరమించుకున్నట్లు తెలిసింది. చంద్రబాబు వద్దని చెప్పడంతో ప్రశాంత్ కిషోర్ వచ్చే ఎన్నికలకు వైఎస్సార్ కాంగ్రెస్‌కు పని చేస్తారని సమాచారం. ప్రస్తుతం వైసీపీ సెంట్రల్ ఆఫీస్‌లో ఐప్యాక్ టీం తన కార్యకలాపాలు కొనసాగిస్తోంది. మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం తరహాలో మరో కొత్త కార్యక్రమానికి ప్లాన్ చేస్తున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం..గత ఎన్నికల్లో వైసీపీకి ప్రశాంత్ కిషోర్ స్ట్రాటజీ బాగా కలిసొచ్చింది. అయితే అప్పట్లో టీడీపీకి ఎలాంటి స్ట్రాటజీ టీమ్ లేదు. తెలుగుదేశం పార్టీకి ఎప్పటి నుంచో పనిచేస్తున్న బ్యాక్ ఎండ్ టీమ్ ఇచ్చిన నివేదికలు ఆధారంగానే చంద్రబాబు నిర్ణయాలు తీసుకునేవారు. అయితే, పీకే టీం రిపోర్ట్స్‌తో వైసీపీకి తిరుగులేని విజయాలు అందాయి. దీంతో అదే టీమ్‌లో పనిచేసిన రాబిన్ సింగ్ ను టీడీపీ తన స్ట్రాటజీ టీమ్ గా పెట్టుకుంది. రెండు టీమ్‌లు కూడా ఎప్పటికప్పుడు సొంత పార్టీ చేయాల్సిన కార్యక్రమాలతో పాటు క్షేత్ర స్థాయి నివేదికలను ఆయా పార్టీల అధినేతలకు అందిస్తున్నారు. అంతేకాదు పీకే, రాబిన్ సింగ్ లు ఇచ్చే సలహాలను సోషల్ మీడియా ద్వారా బాగా ప్రచారంలోకి తీసుకెళ్తున్నాయి రెండు పార్టీల. దీంతో ఈసారి రెండు పార్టీలకు ఆయా టీంలు చాలా బలంగా మారాయని చెప్పవచ్చు. సామాజిక వర్గాల వారీగా ఓటర్లను ఆకట్టుకోవడంలో స్ట్రాటజీ టీమ్‌ల సలహాల పైనే రెండు పార్టీలు ఆధారపడ్డాయి. మరి పీకే టీమ్‌తో వైసీపీ, రాబిన్ సింగ్ టీమ్‌తో టీడీపీకి ఈసారి ఎలాంటి ఫలితాలు వస్తాయనేది ఏపీ రాజకీయాల్లో ఆసక్తికరంగా మారింది.

# హిందూపురంపై పెద్దిరెడ్డి గురి

అనంతపురం, ఆగస్టు 29, వై నాట్ 175 మూడ్‌లో ఉన్న వైసీపీ.. టీడీపీ కీలక నియోజకవర్గాలను ఒక్కొక్కటిగా తన టార్గెట్ రేంజ్‌లోకి తీసుకొస్తోంది. కంచుకోటలైనా? ఇంకోటైనా? బద్దలు కొట్టి తీరాల్సిందేనంటోంది. ఇప్పటికే చంద్రబాబు ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పం లక్ష్యంగా ఓ రేంజ్‌లో పొలిటికల్ వార్ చేస్తున్న అధికార పార్టీ? తాజాగా హిందూపురంను ఫిక్స్ చేసే పని మొదలుపెట్టిందట. ఎప్పట్నుంచో టీడీపీని గెలిపిస్తున్న హిందూపురం ఓటర్లు గత రెండు విడతలుగా సినీ హీరో బాలకృష్ణను అసెంబ్లీకి పంపుతున్నారు. హ్యాట్రిక్ కోసం ప్లాన్ చేసుకుంటున్న బాలయ్యకు చెక్ పెట్టేపని ఆల్రెడీ మొదలైపోయిందట. చూడు?. ఒకవైపే చూడు?. అన్న ఆయన డైలాగ్‌నే రివర్స్ చేసి, చూస్తాం?. రెండో వైపు చూపిస్తాం? అని అంటోందట వైసీపీ అధినాయకత్వం. మిగతా నియోజకవర్గాల సంగతి ఎలా ఉన్నా? కుప్పం, హిందూపురంలో గెలిచి బావ బావమరుదులను ఇంటికి పంపాలనుకుంటోందట.కుప్పం విషయంలో ఇప్పటికే దూకుడుగా ఉన్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తాజాగా హిందూపురం మీద ఫోకస్ ఫోకస్ పెట్టారు. గతంలో ఉమ్మడి అనంతపురం జిల్లా ఇన్ ఛార్జి మంత్రిగా ఉన్నారు పెద్దిరెడ్డి. జిల్లాల విభజన తరువాత రీజనల్ కో–ఆర్డినేటర్ బాధ్యతలు తీసుకున్నారు. ఈ క్రమంలోనే హిందూపురంపై ఫోకస్ పెట్టి?వైసీపీలోని గ్రూప్ వార్‌కు చెక్ పెట్టారు. ఎమ్మెల్సీ ఇక్బాల్‌ను తప్పించి.. కొత్త అభ్యర్థిని రంగంలోకి దించారు. కురుబ కులానికి చెందిన దీపికకు పార్టీ పగ్గాలు ఇచ్చారు. ఆమె భర్త రెడ్డి సామాజిక వర్గం కావడం.. ఇక్కడ పార్టీకి కలిసొచ్చే ఇంకో అంశం. ఈ నిర్ణయం ద్వారా విబేధాలతో ఉన్న నేతలందరికీ షాక్ ఇవ్వడమే కాకుండా రెండు బలమైన సామాజిక వర్గాల మద్దతు వచ్చే విధంగా వ్యూహ రచన చేశారు. దీపికకు కొందరు నేతలు సహకరించకున్నా? బ్యాక్‌గ్రౌండ్‌లో వర్కౌట్ చేస్తున్నారట పెద్దిరెడ్డి. ఎట్టి పరిస్థితుల్లో ఈసారి హిందూపురంలో బాలకృష్ణకు చెక్ పెట్టాలన్నది ఆయన పట్టుదల గా చెబుతున్నారు.టీడీపీ బలగా ఉందని చెప్పుకునే చలివెందుల గ్రామంలో ఇటీవల జరిగిన పంచాయతీ

ఉప ఎన్నికలో వైసీపీ గెలిచిందని, తాము లోకల్‌లో బలంగా ఉన్నామని చెప్పడానికి ఇంతకంటే ఉదాహరణ ఏం కావాలని అడుగుతున్నారట పెద్దిరెడ్డి. హిందూపురంలో గెలవాలని సీఎం జగన్ కూడా గట్టిగా ఉన్నారని, అవసరమైతే స్వయంగా రెండు మూడు సార్లు ప్రచారం నిర్వహిస్తారని కార్యకర్తలకు భరోసా ఇచ్చారని అంటున్నారు. వర్గాలు వీడి దీపిక విజయం కోసం అంతా పని చేయాల్సిందేనని, అటు కుప్పం, ఇటు హిందూపురం రెండు చోట్ల వియ్యంకులకు గట్టి స్ట్రోక్ ఇవ్వాలని అధినాయకత్వం నుంచి ఆదేశాలు వచ్చాయట. మరీ ముఖ్యంగా హిందూపురం నేతలంతా విభేదాలు పక్కనపెట్టి పనిచేస్తే? బాలయ్యని ఓడించడం పెద్ద కష్టం కాదని అంటోందట నాయకత్వం. మరి ఎన్నికల టైంకి పరిణామాలు ఎలా ఉంటాయో చూడాలి.

# పాఠశాల విద్యలో మొదటి భాషగా సంస్కృతం

విజయవాడ, ఆగస్టు 29, ఆంధ్రప్రదేశ్ పాఠశాల విద్యలో మొదటి భాషగా సంస్కృతం సబ్జెక్టును తీసుకు రావాలని ఆ రాష్ట్ర విద్యాశాఖ నిర్ణయం తీసుకుంది. ఈ క్రమంలోనే పాఠశాల విద్యాశాఖ ఇప్పటికే ఇందుకు సంబంధించిన ప్రతిపాదనను ఏపీ సర్కారుకు పంపించింది. త్వరలోనే ఉత్తర్వులు కూడా రాబోతున్నట్లు తెలుస్తోంది. మొదటి భాషగా సంస్కృతం భాషను ఎంచుకున్న విద్యార్థులు రెండో భాషగా హిందీకి బదులు తెలుగు సబ్జెక్టు చదవాల్సి ఉ ంటుంది. అలాగే మూడో భాషగా ఆంగ్లం(ఇంగ్లీషు) ఉంటుంది. తెలుగు సబ్జెక్టును మొదటి భాషగా తీసుకున్న వారు రెండో భాషగా హిందీ చదవాల్సి ఉండగా.. ఎప్పటిలాగే మూడో భాషగా ఇంగ్లీషు ఉంటుంది. విద్యార్థులు ఆరో తరగతిలో మొదటి భాషను ఎంపిక చేసుకునే అవకాశం కల్పించేందుకు విద్యాశాఖ ఏర్పాట్లు చేస్తోంది. సంస్కృతం పుస్తకాలు ఆరో తరగతి నుంచి ఉ న్నాయి. పదో తరగతి పరీక్షల సంస్కరణల్లో భాగంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కాంపోజిట్ తెలుగును తొలగించింది. ఇందులో తెలుగు 70 మార్కులు, సంస్కృతం 30మార్కులకు ఉండేది. తెలుగునే వంద మార్కులకు చేసినందున సంస్కృతం సబ్జెక్టుకు అవకాశం కల్పించాలనే డిమాండ్ వచ్చింది. దీంతో పాఠశాల విద్యాశాఖ ఈ నిర్ణయం తీసుకుంది. అలాగే కొన్ని ప్రభుత్వ పాఠశాలల్లో సంస్కృతం ఉపాధ్యాయులు పని చేస్తున్నారు. అంతేకాదండోయ్ ఏపీ రాష్ట్ర వ్యాప్తంగా కన్నడ, తమిళం, ఒడియా, హిందీ, ఉర్దూ మొదటి భాషగా చదువుతున్న విద్యార్థులు 10వేల వరకు ఉన్నారు. ఇప్పుడు సంస్కృతం తీసుకువస్తే ఈ విద్యార్థుల సంఖ్య మరింతగా పెరిగే అవకాశం ఉంది. సంస్కృతంలో ఎక్కువ మార్కులు సాధించే వీలు ఉన్నందున ఎక్కువ శాతం మంది విద్యార్థులు సంస్కృతాన్నే మొదటి భాషగా తీసుకునే అవకాశం కనిపిస్తోంది

# వన్యమృగాలు ఎందుకు దారి తప్పుతున్నాయి..

తిరుపతి, ఆగస్టు 29, జీవ వైవిధ్యం కలిగిన దట్టమైన అటవీ ప్రాంతం నుండి వన్యమృగాలు దారి తప్పి ఎందుకు బయటకు వస్తున్నాయి. మనుషులను చూస్తే పక్కకు జారుకునే వన్యమృగాలు చిన్నారులపైన దాడులు చేస్తున్న సందర్భాలు ఎందుకు నెలకొంటున్నాయి. ఒక్కసారి శేషాచలం అటవీ ప్రాంతంలో వన్యమృగాల సంతతి పెరగడమే దాడులకు ముఖ్య కారణమా? అసలు శేషాచలం అటవీ ప్రాంతంలో ఏం జరుగుతుంది? వన్యమృగాలు బయటకు రాకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలంటే?కోట్లాది మంది ఆరాధ్యదైవమైన శ్రీనివాసుడు కొలువైయున్న తిరుమలలో ప్రస్తుతం వన్యమృగాల సంచారం అధికమైంది. గత కొద్ది రోజులుగా శేషాచలం అటవీ ప్రాంతం నుండి బయటకు వచ్చిన వన్యమృగాలు ఇటు టీటీడీని, అటు శ్రీవారి భక్తులను టెన్షన్ కు గురి చేస్తున్నాయి. ఈ ఏడాది జూన్ 22వ తారీఖున అలిపిరి నడక మార్గంలో ఓ ఐదేళ్ళ బాలుడు కౌశిక్ పై దాడి చేసిన చిరుత సమీపంలోని అటవీ ప్రాంతంలోకి ఎత్తుకెళ్ళి, బాలుడుని తీవ్రంగా గాయపరిచింది. అయితే చిరుత దాడి నుండి పూర్తి బాలుడు కోలుకోవడంతో టీటీడీ, శ్రీవారి భక్తులు కొంత ఊపిరి పీల్చుకున్నారు. ఈ ఘటనను మరువక ముందే బాలుడిపై చిరుత దాడి చేసిన ఘటనకు కూతవేటు దూరంలోనే ఆరేళ్ళ బాలిక లక్షితపై దాడి చేసిన చిరుత సమీపంలోని అటవీ ప్రాంతంలోకి ఎత్తుకెళ్ళి క్రూరంగా చంపేసింది. ఈ ఘటనతో ఒక్కసారిగా టీటీడీ ఉలిక్కి పాటుకు గురైంది. శేషాచల అటవీ ప్రాంతంలో కోవిడ్ ముందు వరకు చిరుతల సంతతి తక్కువగా ఉండేది. కేవలం తిరుమల పరిసర ప్రాంతాల్లో 8 నుంచి 10 వరకు ఉన్న చిరుతల సంఖ్య ఉండేది. కోవిడ్ సమయంలో భక్తుల రద్దీ లేకపోవడం కారణంగా ఈ ప్రాంతం ఒక్కసారిగా నిర్మానుషంగా మారిన సందర్భంలో చిరుతలకు స్వేచ్ఛ లభించడంతో చిరుతలు కలయిక అధికంగా జరిగింది. దీంతో వీటి సంతతి గణనీయంగా పెరిగింది. ఇటీవల చిన్నారులపై చిరుతపులులు దాడి చేసిన ఘటన తర్వాత టీటీడీ అటవీశాఖ అధికారులు చిరుతల సంతతిపై పూర్తిస్థాయిలో ఆరా తీశారు. ఈ క్రమంలోనే తిరుమల పరిసర ప్రాంతాల్లో ప్రస్తుతం 40కు పైగానే చిరుతలు సంఖ్య ఉన్నట్టు అటవీ శాఖ అధికారులు అంచనాకు వచ్చారు. చిరుతలతో పాటుగా, ఎలుగుబంటుల సంచారం టీటీడీని కలవర పాటుకు గురి చేస్తుంది. ఇక సాధారణంగా వర్షా కాలంలో(చిత్త కార్తీక మాసం) నెలలో చిరుతలు అధికంగా కలయిక సాగించే మాసం కావునా చిరుతలు ఒకవైపు నుండి మరోవైపుకు కలయిక సాగించేందుకు వెళ్తున్న తరుణంలో చిరుతల సంచారం అధికంగా ఉ ండవచ్చనే టీటీడీ అటవీ శాఖ అధికారులు నిర్ధారణకు వచ్చారు. ఈ క్రమంలోనే అలిపిరి నడక మార్గంలో గల శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంకు కోతవేటు దూరంలో ఉన్న ఓ నీటి తొట్టిలో రెండు రోజుల క్రితం ఓ ఏలుగుబంటి ఉన్నట్టు అటవీశాఖ అధికారులు గుర్తించారు. అయితే మత్తు మందు ఇచ్చి ఎలుగుబంటిని బంధించేందుకు అటవీ శాఖ అధికారులు సహాలవిధాలుగా ప్రయత్నం చేసినప్పటికీ అధికారుల ప్లాన్ ను చిత్తు చేస్తూ ఏలుగుబంటి తప్పించుకుంది. ఈ క్రమంలో శ్రీవారి మెట్టు మార్గంతో పాటుగా అలిపిరి నడక మార్గంలో ఎలుగుబంటులను బంధించేందుకు 100 మంది సిబ్బందిని టీటీడీ అటవీశాఖ అధికారులు ఏర్పాటు చేశారు. దట్టమైన చెట్లతో నిండిన శేషాచల అటవీ ప్రాంతం ఎన్నో వన్యప్రాణులు, వన్యమృగాలకు ఆవాస స్థలం. తిరుపతి నుండి తిరుమలకు వెళ్లే మార్గాలలో వన్యప్రాణులు భక్తులకు కనువిందు చేస్తూ ఉంటాయి. ఇలా వన్యప్రాణులను చూసిన భక్తులు ఆనందంతో వాటికి ఆహారం తినిపించేందుకు, వాటితో ఫోటోలు దిగేందుకు ఎక్కువ ఉత్సాహం చూపిస్తుంటారు. ఈ క్రమంలోనే వన్యప్రాణులు ఆయా ప్రదేశాలలో అధికంగా తిరుగుతూ ఉండడం కారణంగా ఆ ప్రదేశాలకు వేట సాగించేందుకు చిరుతలు వస్తున్నట్లు టీటీడీ అటవీశాఖ అధికారులు గుర్తించారు. అంతేకాకుండా శేషాచలం అటవీ ప్రాంతంలో వన్యమృగాలు నీటి కొరత ఉండడం కారణంగా దాహార్తిని తీర్చుకునేందుకు అటవీ ప్రాంతం నుండి బయటకు వస్తున్నాయని, అయితే నడక మార్గాలకు దూరంగా అటవీ ప్రాంతంలో చెక్ డ్యాంలను ఏర్పాటు చేయడం ద్వారా వన్యమృగాలు అక్కడే ఉండే సంచరించే అవకాశం ఉంటుందని అటవీ శాఖ నిపుణులు చెబుతున్నారు. అటవీ ప్రాంతంలో అన్ని రకాల జంతువుల సమతుల్యంగా ఉన్నప్పుడే పర్యావరణ పరిరక్షణ జరుగుతుంది. శేషాచలంలోని చిరుతలను, ఎలుగుబంటులను ఇక్కడి నుండి తరలిస్తే, పర్యావరణ అసమతుల్యం ఏర్పడే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. చిరుతల వేటలో అధికారులు అతిఉత్సాహం చూపించకుండా నడక మార్గాలకు సమీపంలోని వన్యమృగాల బంధించి వాటిని మాత్రమే మరోక ప్రాంతంలో వదిలి పెట్టాలని నిపుణులు చెబుతున్నారు.నడక మార్గంలో 300 ట్రాప్ కెమెరాలు, శ్రీవారి మెట్టు మార్గంలో యనభై ట్రాప్ కెమెరాలు ఏర్పాటు చేశామని సిసిఏఫ్ నాగేశ్వర రావు వెల్లడించారు. అదేవిధంగా 100 మంది సిబ్బంది క్షేత్ర స్థాయిలో పని చేస్తున్నారని, మోకాళ్ళ మెట్టు, నరసింహస్వామి ఆలయం ఆవరణలో ట్రంక్ లైజింగ్ ఎక్విుంప్మెంట్ సిద్దంగా పెట్టుకున్నాంమని, మెట్ల మార్గంలో వంద మంది గ్రూప్ లుగా వెళ్ళాలని కోరారు. టీటీడీ నుంచి సంపూర్ణ సహకారం అందిస్తున్నారని, చిరుత, ఎలుగు బంటి కూడా ఈ పరిసర ప్రాంతాల్లో తిరుగుతున్నాయని, నడక మార్గంలో గణనీయంగా తగ్గిన భక్తులు సంఖ్య తగ్గిందన్నారు. లక్షితను చంపినది చిరుతనే అని నిర్ధారణ అయ్యింది. కానీ ఇప్ఒటి వరకూ పట్టుకున్న రెండు చిరుతలో ఏది అనేది రిపోర్ట్ రావాల్సి ఉందన్నారు. ఏడో మైలు వద్ద ఒక చిరుత, ఎలుగు బంటి మాత్రమే ఉన్నట్టు కెమెరా ట్రాప్ ద్వారా తెలుస్తోందని, వైల్డ్ లైఫ్ ఇండియా వారి గైడ్ లైన్స్ ప్రకారం కంచె ఏర్పాటుపై నిర్ణయం ఉంటుందని, మహారాష్ట్ర నుంచి కొన్ని బోనులు తీసుకు వచ్చి వాటిని కొన్ని రీమోడల్ చేస్తున్నట్లు చెప్పారు. కంఫా ఫండ్స్ తో అటవీ సమీప ప్రాంతాల్లో ఫెన్సింగ్ ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటున్నాంమని, జూలై నుంచి సెప్టెంబర్ వరకు జంతువులు సంపర్కం సమయం వల్ల చిరుతల కదలికలు ఎక్కువ అయ్యాయని సిసిఏఫ్ నాగేశ్వరరావు తెలియజేశారు.

# కే ఏ పాల్ నిరాహార దీక్ష



విశాఖపట్నం విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు పేరుతో కేఏ పాల్ ఆమరణ నిరాహార దీక్ష మొదలు పెట్టారు. కేంద్రం ప్రకటన చేసే వరకు తన దీక్ష కొనసా గుతుందని లేదా నా ప్రాణా లు పోయేవరకు ఈ దీక్ష కొనసాగుతుం దని కేఏ పాల్ తేల్చి చెప్పారు.ఈ క్రమం లో తనకు ఏదైనా జరిగితే దానికి నరేంద్ర మోదీ, అమి త్ షానే బాధ్యత అని అన్నారు.నరేంద్ర మోదీతో పాటుగా, అదానీ తొత్తులు కొంతమంది విశా ఖ స్టీల్పై తాను వేసిన పిటిషన్ ను విచారణకు రాకుండా అడ్డు కుంటున్నా రని అన్నారు.దాదాపు 8 లక్షల కోట్ల విలువ చేసే స్టీల్ ప్లాంట్ ను,4 వేల కోట్లకి అమ్మాలని ప్రయత్నం చేస్తున్నా రని కేఏ పాల్ ఆరోపించారు.కేంద్రం స్టీల్ ప్లాం టు అమ్మనని ప్రకటన చేయా లని అన్నారు.

# ఆస్పత్రికి వైసీపీ రంగులు

కడప, ఆగస్టు 29, నాలుగేళ్ళలో వైసీపీ పాలన అంతా విగ్రహాలు, రంగుల చుట్టూనే తిరుగుతుంది. ప్రభుత్వ కార్యాయాలయాల దగ్గర్నుంచి, యూనివర్సిటీల పేరు మార్పు వరకూ.. విగ్రహాల దగ్గర్నుంచి, నిగ్రహం కోల్పోయి బూతులు మాట్లాడడం వరకూ వైసీపీ నేతలు పీహెచ్డీ పట్టాలు అందుకున్నారు. ఈ రంగుల పిచ్చి ఏంటని ఇప్పటికే పదులసార్లు కోర్టు చేత మొట్టికాయలు వేయించుకుని తల బొప్పి కడుతున్నా.. వైసీపీ నేతల తీరుమాత్రం మారడం లేదు. ఇంకా చెప్పాలంటే మీకు పిచ్చి పట్టిందిరా నాయనా ఎక్కడికైనా వెళ్లి ట్రీట్మెంట్ తీసుకోవాలని.. ప్రతిపక్షాలు, సామాన్యులు గగ్గోలు పెడుతున్నా.. నవ్వి పోదురు నాకేంటి అనేలా ఉంది వైసీపీ నేతల వ్యవహారం.ఇప్పటికే దేవాలయాలకు, ప్రభుత్వ కార్యాలయాలకు, ఆసుపత్రులకు, విద్యుత్ స్తంభాలకు, కరెంట్ వైర్లకు, స్మశానంలో సమాధులకు, పశువుల ఆసుపత్రిలో బోనులకు, పబ్లిక్ టాయిలెట్స్ ను సైతం వదలకుండా అన్నిటికీ వైసీపీ రంగులేశారు.

## సి పి ఎస్ స్థానం లో పాత పెన్షన్ విధానము మాత్రమే అమలు లో తేవాలి.

– అప్టాకర్నూలు ఆగష్టు 29 విభారె న్యూస్.ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రములో మూడు లక్షల మంది కి పైగా వున్న సి పి ఎస్ ఉ ద్యోగుల ఆకాంక్ష పాత పెన్షన్ విధానం, కానీ ప్రస్తుతం ప్రభుత్వం దానిని కాదని ప్రభుత్వ పెన్షన్ విధానం ను అమలు లోకి తేవటానికి ప్రయత్నం చేయుచున్నది.దేశంలో అరు రాష్ట్రాలలో పాత పెన్షన్ విధానం పునరుద్ధరణ చేయుటకు ప్రయత్నాలు జర్గుతుంటే మన రాష్ట్రం లో అందుకు వ్యతిరేకంగా చర్యలు చేపడుతున్నారు.ఉద్యోగుల సంక్షేమం కోసమే పనిచేసే ప్రభుత్వం గా రాష్ట్రం లో సి పి ఎస్ ఉద్యోగులకు పాత పెన్షన్ విధానం ను అమలు లోకి తేవటానికి ప్రయత్నం చేయాలి అని ఏ పి ప్రైమరీ టీచర్స్ అసోసియేషన్ (అప్టా) సభ్యుల పక్షాన ఉపాధ్యాయ ఉద్యోగుల పక్షాన కోరుతూ నేడు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ కి, ఇతర అధికారులకు మంగళవారం వినతి పత్రం సమర్పించడం జరిగింది.

## అచ్చ తెలుగు చిచ్చర పిడుగు గిడుగు వెంకట రామమూర్తి గారు....

జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించిన నంద్యాల జిల్లా ఎస్పీ కె.రఘువీర్ రెడ్డి



నంద్యాల మా ప్రతినిధి ఆగస్టు 29 విభారె న్యూస్ : గిడుగు. వెంకట రామమూర్తి గారి జన్మదినం సందర్భంగా తెలుగు భాషా దినోత్సవాన్ని జరుపుకుంటున్నము ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ కె .రఘువీర్ రెడ్డి నంద్యాల జిల్లా పోలీస్ కార్యాలయం నందు గిడుగు.వెంకట రామమూర్తి గారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఆగస్ట 29వ తేదీన తెలుగు భాషా దినోత్సవం గా జరుపుకుంటున్నాం దీనికి కారణం గ్రాంధిక భాషను పండితుల వద్దనుండి పామర జనాలకు చేరువేసే దిశగా నిరంతరం కృషి చేసిన తెలుగు భాషోద్యమ స్ఫూర్తి దాత గిడుగు.వెంకట రామమూర్తి గారు. ఆయన జయంతిని రాష్ట్ర ప్రభుత్వం తెలుగు భాష దినోత్సవంగా గుర్తించడం జరిగింది.ఈ సందర్భంగా నంద్యాల జిల్లా పోలీస్ కార్యాలయంలో గత వారం రోజుల నుండి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల ప్రకారం తెలుగు భాష గొప్పతనాన్ని నలుదిశలా వ్యాప్తి చేసిన గిడుగు. వెంకట రామమూర్తి గారి వారోత్సవాలను జిల్లా పోలీసు కార్యాలయంలో జరుపుకొన్నాము. తెలుగు భాషాభివృద్ధికి ఆయన చేసిన కృషి అనిర్వచనీయం. ప్రాచీన సంస్కృత భాష జాలం నుంచి విడివడి ప్రాథమిక స్థాయి నుంచి మాతృభాషపై పట్టు సాధించాలని జాతి పటిష్టతలో వ్యవహారిక భాష ప్రధాన పాత్ర వహిస్తుందని దానికి రూపకల్పన చేసిన వ్యక్తి గిడుగు. వెంకట రామమూర్తి పంతులు గారు. మనకు మన తల్లిదండ్రులు నేర్పినటువంటి మాతృభాషపై మక్కువ పరిజ్ఞానం పెంపొందించుకోవాలని ఇష్టపడి మక్కువతో బుక్ రీడింగ్ అనేది అలవాటు చేసుకోవాలని దానిని మీ పిల్లలకి వచ్చే తరం వారికి మాతృభాషపై అవగాహన కల్పించాలని, మాతృభాషపై అవగాహన కలిగిన వారు ఏ విషయం అయిన సులువుగా అర్థం చేసుకునే వీలు ఉంటుందని, మనం ఎంత ఉన్నత స్థాయిలో ఉన్న తల్లిదండ్రులను మాతృభాషను మరువరాదని జిల్లా ఎస్పీ గారు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ గారితో పాటు అడిషనల్ ఎస్పీ జి వెంకటరాముడు స్పెషల్ బ్రాంచ్ డిఎస్పి జేవి సంతోష్ ,ఎఎఓ నిజాముద్దీన్ ఆర్ ఐ లు సుధాకర్ ,శ్రీనివాసులు ఆర్ ఎస్సై లు, స్పెషల్ పార్టీ పోలీసులు,జిల్లా పోలీస్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పారిశుధ్య పనుల పై నిర్లక్ష్యం వద్దు రవి చంద్రా రెడ్డి మున్సిపల్ కమిషనర్

నంద్యాల మా ప్రతినిధి జూలై 29 . విభారె న్యూస్ : స్థానిక పట్టణంలో మంగళవారం నాడు నంద్యాల మున్సిపల్ కమిషనర్ రవి చంద్రా రెడ్డి హెల్త్ ఆఫీసర్ అంకిరెడ్డి. శానిటేషన్ సూపరైజర్ లక్ష్మినారాయణ. శివ ప్రసాద్ రెడ్డి తో కలసి ఎమ్ ఎస్ నగర్. బొమ్మల సత్రం. ఊడుమార్పురం . పరిసర ప్రాంతాల్లో పారిశుధ్య నిర్వహణను డ్రైనేజీ క్లీనింగ్ పనులను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ పారిశుధ్య పనుల పై ఎక్కడ ఆలసత్వం ప్రదర్శించ వద్దని సిబ్బంది కి సూచించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఆఫీసర్ అంకిరెడ్డి. శానిటేషన్ సూపరైజర్ లక్ష్మినారాయణ. శివ ప్రసాద్ రెడ్డి. మున్సిపల్ సిబ్బంది . సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# బస్సుయాత్రను జయప్రదం చేయండి

## గోడ పత్రికలను విడుదల చేస్తున్న సిపిఐ నాయకులు



పెద్దకడబూరు ఆగష్టు 29 :(n (విభారె న్యూస్)పెద్దకడబూరు :కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా తలపెట్టిన సిపిఐ బస్సుయాత్రను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్య వర్గ సభ్యులు భాస్కర్ యాదవ్, మండల కార్యదర్శి వీరేష్, రైతు సంఘం తాలూకా కార్యదర్శి ఆంజనేయ పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రమైన పెద్దకడబూరులోని స్థానిక బస్టాండ్ లో సిపిఐ ఆధ్వర్యంలో రాష్ట్రాన్ని రక్షించండి – దేశాన్ని కాపాడండి అంటూ సిపిఐ బస్సుయాత్రను జయప్రదం చేయాలంటూ గోడ పత్రికలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు వ్యతిరేకంగా నిర్ణయాలు తీసుకుని నట్టేట ముంచుతున్నారని విమర్శించారు. నిత్యావసర వస్తువుల ధరలను పెంచి సామాన్య ప్రజలపై మోయలేని భారాన్ని మోపిందని ఆరోపించారు. దేశంలో, రాష్ట్రంలో రోజు రోజుకు నిరుద్యోగం పెరుగుతుందన్నారు. రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం రౌడీజం పాలన సాగిస్తూ ప్రజాస్వామ్యాన్ని పక్కదోవ పట్టిస్తూ నియంతలా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని వైసీపీ ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు బస్సుయాత్రను చేపట్టడం జరిగిందన్నారు. సెప్టెంబర్ 2 జరిగే బస్సుయాత్రలో నాయకులు, కార్యకర్తలు, రైతులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తిక్కన్న చంద్ర యాసిను ఆటో శంకర్ నాగేష్ నర్సింహులు భాష తదితరులు పాల్గొన్నారు

# బస్సు యాత్ర కరపత్రాలను విడుదల చేస్తున్న సిపిఐ నాయకులు



నంద్యాల మా ప్రతినిధి ఆగస్టు 29 విభారె న్యూస్ :-సాగునీటి ప్రాజెక్టులపై నంద్యాలలో సిపిఐ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి సదస్సును జయప్రదం చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కే. రామాంజనేయులు, జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడు పిలుపునిచ్చారు. సిపిఐ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో ఈనెల 17 నుండి ప్రజా కార్మిక, కర్షక సమస్యల పరిష్కారం కొరకు ప్రారంభమైన బస్సుజాత సెప్టెంబర్ ఒకటిన నంద్యాలకు రానున్న సందర్భముగా సిపిఐ కార్యాలయంలో పార్టీ నాయకులతో కలిసి కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రాన్ని రక్షించండి, దేశాన్ని కాపాడండి అన్న నినాదంతో బస్సు యాత్ర సాగుతుందని, రాయలసీమ నీటిపారుదల ప్రాజెక్టులపై సెప్టెంబర్ 1న నంద్యాలలో రాష్ట్రస్థాయి సదస్సు జరుగుతుందని వివరించారు. నిత్యం కరువులతో తల్లడిల్లుత^న్న రాయలసీమలో నీటిపారు దల ప్రాజెక్టులు పూర్తి చేసి ప్రతి ఎకరాకు సాగునీరు, ప్రతి గ్రామానికి త్రాగునీరు అందించి కరువు నుండి శాశ్వతంగా విముక్తి చేసి తన తండ్రి ఆశయాలను నిర్వహిస్తానని చెప్పిన సీఎం జగన్ నాలుగున్నర సంవత్సరాల పాలనలో ఒక ప్రాజెక్టు కూడా పూర్తిచేసి అదనంగా ఒక ఎకరా ఆయకట్టుకు కూడా నీరు అందించలేకపోయారని ఆరోపించారు. రాయలసీమ ప్రాజెక్టులు పూర్తి చేయకపోగా కేంద్రంలో ఉన్న బిజెపి రాయలసీమ రైతాంగ వ్యతిరేక చర్యలకు పాల్పడుతున్నా పల్లెత్తు మాట మాట్లాడడం లేదన్నారు. రాయలసీమ ప్రజానీకం రాయలసీమకు రాష్ట్ర రాజధాని, కృష్ణ నీటి కేటాయింపుల్లో ప్రాధాన్యత కల్పించాలని, 1937లో పెద్ద మనుషులు చేసుకున్న శ్రీబాగ్ ఒప్పందం అమలుకు నోచుకోలేదన్నారు. 1951లో కృష్ణ, పెన్నార్ ప్రాజెక్ట అనుమానాలు, అపోహలతో అటకెక్కించబడిందని, 1953లో కర్నూలులో ఏర్పాటయిన రాష్ట్ర రాజధాని 1956లో హైదరాబాద్ కు మార్చారని,బళ్ళారి కర్ణాటకలో కలపడం వల్ల తుంగభద్ర జలాశయం కోల్పోయామన్నారు. నీటి వివాదాలపై ఏర్పాటయిన బచావత్ ట్రిబ్యునల్ వల్ల నికర జలాలు కొల్పోయామని, బ్రజేష్ కుమార్ ట్రిబ్యునల్ వల్ల మిగులు జలాలు కూడా కోల్పోయే ప్రమాదం ఏర్పడిందన్నారు. హక్కులు, అవకాశాలను కోల్పోయి దగాపడి వెనుకబడ్డ రాయలసీమలో తగినంత వర్షపాతం నమోదు కావడం లేదని, ఏడాదికేడాది కరువు పీడిత మండలాల సంఖ్య పెరుగుతుందే తప్ప తగ్గడం లేదన్నారు. అనంతపురం జిల్లాలో ఇప్పటికే సాగు భూమి పంటలకు నోచుకోక ఎడారి ఛాయలు అలుముకుంటున్నాయని అన్నారు. సెప్టెంబర్ 1న మున్సిపల్ టౌన్ హాల్లో జరిగే రాష్ట్రస్థాయి సదస్సులో సభాధ్యక్షులుగా ఏపీ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రయ్య పాల్గొంటారని, ప్రధాన వక్తలుగా మాజీ ఎమ్మెల్యే, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి ఎన్ఎండి ఫరూక్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తులసిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే, సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎంఏ గఫూర్, సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గసభ్యులు జి. ఓబులేసు, రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు. బొజ్జా దశరథరామిరెడ్డి, సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గసభ్యులు డి జగదీష్, సిపిఐ రాష్ట్ర కార్యవర్గసభ్యులు రామాంజనేయులు పాల్గొంటారని, సీపీఐ జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు ఆహ్వానిస్తారని, జిల్లా సహాయ కార్యదర్శి బాబా ఫకృద్దీన్ వందన సమర్పణతో కార్యక్రమం ముగుస్తుందని పేర్కొన్నారు. కనుక ఈ సదస్సును విజయవంతం చేయాలని ప్రజలకు, రైతులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి ప్రసాద్, సహాయ కార్యదర్శి సోమన్న, ఎఐటియుసి పట్టణ అధ్యక్షులు శ్రీనివాసులు, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి సుబ్బరాయుడు, ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి నాగరాముడు, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ధనుంజయుడు, ఉపాధ్యక్షుడు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## జ్యోతి డయాగ్నస్టిక్ సెంటర్ గుర్తింపును రద్దు చేయాలి ఏఐవైఎఫ్




కర్నూలు, ఆగష్టు 29 విభారె న్యూస్ :కర్నూల్ నగరంలోని కొత్త బస్టాండ్ సమీపంలో ఉన్న జ్యోతి డయాగ్నోస్టిక్ సెంటర్ గుర్తింపును రద్దుచేసి యాజమాన్యంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు కె శ్రీనివాసులు డిమాండ్ చేశారు ఏఐవైఎఫ్ నాయకుల బృందం నగరంలోని వివిధ డయాగ్నోస్టిక్ సెంటర్లోని సందర్శించారు ఈ సందర్భంగా కొత్త బస్టాండ్ దగ్గరలో ఉన్న జ్యోతి డయాగ్నోస్టిక్ సెంటర్లో ప్రభుత్వ నిబంధనల ప్రకారం వివిధ టెస్టులకి వారు వసూలు చేస్తున్న రేట్ల పట్టికను( సిటీ చాట్ ) ఏర్పాటు చేయకుండా ఇష్టానుసారంగా డబ్బులు వసూలు చేస్తున్నారని వారు ఆరోపించారు అదేవిధంగా టెస్టులు నిర్వహించే టెక్నీషియన్స్ కూడా అర్హత లేనటువంటి వారి చేత టెస్టులు నిర్వహిస్తున్నారని ఇది ప్రజల ప్రాణాలకే ప్రమాదకరమని ఇలాంటి వాటి పైన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వెంటనే చర్యలు తీసుకోవాలని వారి డిమాండ్ చేశారు మరి ముఖ్యంగా గర్భిణీ స్త్రీలకు నిర్వహించే వివిధ స్కానింగ్ లను అర్హత కలిగిన డాక్టర్లు సిఫారసు చేస్తేనే నిర్వహించాలని నిబంధన ఉన్నప్పటికీ దానిని తుంగలో తొక్కి గ్రామీణ ప్రాంతాల్లో ఆర్ఎంపీ డాక్టర్లతో కుమ్మక్కై వారికి పర్సంటేజీలు ఇస్తూ అవసరం ఉన్నా లేకపోయినా గర్భిణీ స్త్రీలకి మరియు వివిధ రకాల పేషంట్లకి స్కానింగ్ లో వివిధ రకాల పరీక్షలు నిర్వహిస్తున్నారన్నారు జ్యోతి డైయాగ్నోస్టిక్ సెంటర్ దగ్గర అర్ధగంట వేచి ఉండగానే గ్రామీణ ప్రాంతాల నుండి అమాయక ప్రజలు అర్హత లేనటువంటి ఆర్ఎంపీ డాక్టర్లు సిఫారసు తీసుకొని జ్యోతి డయాగ్నోస్టిక్ సెంటర్ కు రావడం జరిగిందని ఇదే అదునుగా తీసుకున్న యాజమాన్యం ఇష్టానుసారంగా రేట్లు వేసి అమాయక ప్రజలను ఆర్థికంగా మోసం చేయడమే కాకుండా వారి ఆరోగ్యంతో చెలగాటమాడుతున్న జ్యోతి డయాగ్నోస్టిక్ సెంటర్ యాజమాన్య పై చర్యలు తీసుకొని దాన్ని గుర్తింపు రద్దు చేయాలని వారి డిమాండ్ చేశారు అర్హత లేని ఆర్ఎంపీ డాక్టర్లు సిఫారసు చేసిన రిసిప్ట్ ఆధారంగా ఉన్నాయని వీటిని తీసుకొని ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో త్వరలోనే జిల్లా వైద్య శాఖ అధికారి, సమర్పిస్తామని జిల్లా వైద్య శాఖ అధికారి మామూళ్ల మత్తు వీడి ఇలాంటి వాటిపై చర్యలు తీసుకొని ప్రజల ప్రాణాలు కాపాడాలని లేనిపక్షంలో ఏఐవైఎఫ్ గా జిల్లా కలెక్టర్ గారి దృష్టికి తీసుకెళ్లి జ్యోతి డయాగ్నస్టిక్ సెంటర్ పై చర్యలు తీసుకునే అంతవరకు ఉద్యమిస్తామని వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నగర అధ్యక్షులు బాబయ్య , నగర నాయకులు చంటి, హుస్సేన్, శేషన్న,తదితరులు పాల్గొన్నారు.

## నాలుగవ రోజు మంగళవారం కొనసాగిన ఎస్సై అభ్యర్థుల ఈ వెంట్స్



కర్నూలు స్టాఫ్ రిపోర్టర్ ఆగష్టు 29 విభారె న్యూస్.పోలీసు నియామక ప్రక్రియలో భాగంగా రాయలసీమ జోన్ కు సంబంధించి ఎస్సై ఉద్యోగాల ప్రాథమిక రాత పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులకు కర్నూలు ఏపీ ఎస్పీ 2 వ బెటాలియన్ లో నాల్గవ రోజు దేహదారుఢ్య పరీక్షలు ప్రశాంతంగా కొనసాగుతున్నాయి.ఈ రోజు 800 మంది అభ్యర్థులను పిలిచారు.ఇప్పటివరకు 534 మంది అభ్యర్థులు హాజరయ్యారు. వీరికి సర్టిఫికెట్స్ వెరిఫికేషన్ తర్వాత బయోమెట్రిక్, ఎత్తు, చాతి వంటి ఫిజికల్ మెజర్మెంట్ టెస్టులు నిర్వహించారు.అనంతరం వీరందరికీ ఫిజికల్ ఎఫిషియన్సీ టెస్ట్ లు 1600 మీటర్ల పరుగు, 100 మీటర్ల పరుగు,లాంగ్ జంప్ పరీక్షలు జరుగుతున్నాయి.ఈ దేహదారుఢ్య సామర్థ్య పరీక్షలను కర్నూలు రేంజ్ డిఐజి ఎస్. సెంథిల్ కుమార్ ఐపియస్,జిల్లా ఎస్పీ జి.కృష్ణకాంత్ ఐపియస్,సెబ్ అడిషనల్ ఎస్పీ కృష్ణ కాంత్ పటేల్ ఐపియస్ దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు.

## సచివాలయ సిబ్బంది సమయ పాలనతో విధులు నిర్వహించండి లేకపోతే వేటు పడుతుంది :రవి చంద్రా రెడ్డి మున్సిపల్ కమిషనర్



నంద్యాల మా ప్రతినిధి ఆగస్ట 29 విభారె న్యూస్ :-సచివాలయ సిబ్బంది సమయ పాలన తో విధులు నిర్వహించాలని. లేని పక్షంలో వేటు పడుతుందని ఆయన అన్నారు. మంగళవారం నాడు ఓ ప్రకటన లో మాట్లాడుతూ ప్రతి సచివాలయంలో ప్రతి రోజు మధ్యాహ్నం 3 గంటల నుంచి 5 గంటల వరకు సిబ్బంది అందరూ ఉండి స్పందన కార్యక్రమం నిర్వహించాలని ఆదేశించిన నిర్లక్ష్యం కారణంగా కలెక్టర్ గారు సలీమ్ నగర్, లలితా నగర్ అడ్మిన్లను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారని తెలిపారు. క్రమశిక్షణతో అప్పగించిన పనులను నిర్దేశిత కాల పరిమితిలోగా పూర్తి చేయాలని మున్సిపల్ కమిషనర్ రవి చంద్రా రెడ్డి అన్నారు. ప్రతిరోజు మధ్యాహ్నం 3 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు సచివాలయంలో స్పందన కార్యక్రమాన్ని తప్పనిసరిగా నిర్వహించాలని ఆదేశించారు . స్పందనకు సంబంధించిన రిజిస్టర్లను నిర్వహిస్తూ, నిర్ణీత కాల పరిమితి లోపు స్పందన ఫిర్యాదులను మరియు వినతులను పరిష్కరించడంతో పాటుగా, సచివాలయ కార్యదర్శులు నిర్వహించవలసిన అన్ని రిజిస్టర్ లను, ఎప్పటికప్పుడు అప్డేట్ చేసి ఉంచాలని తెలియజేశారు.

## తెలుగు భాషాభివృద్ధికి ఎనలేని కృషిచేసిన ఉద్యమకారుడు.

– గిడుగు రామమూర్తిని కొనియాడిన టేకి వెంకటరామం.

కర్నూలు జిల్లా ప్రతినిధి ఆగష్టు 29 విభారె న్యూస్.గిడుగు రామమూర్తి పంతులు జన్మదినోత్సవ సందర్భంగా తెలుగు భాషా వారోత్సవాలలో భాగంగా కర్నూలు ప్రాంతీయ అధికారి వారి కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సమావేశాన్ని ఉద్దేశ్యించి మాట్లాడుతూ కర్నూలు ప్రాంతీయ అధికారి టేకి వెంకటరామం,తెలుగు భాషాభివృద్ధికి ఎనలేని కృషిచేసిన తెలుగు భాష ఉద్యమకారుడు, సంఘసంస్కర్త, చరిత్రకారుడు,బహుభాషా కోవిదుడు,తెలుగు వ్యవహారిక భాషను గ్రంథ రచనకు స్వీకరింప చేయడానికి చిత్తశుద్ధితో కృషి చేసిన అచ్చ తెలుగు చిచ్చర పిడుగు మన గిడుగు రామమూర్తి పంతులు సేవలను కొనియాడారు.మాతృ భాష గొప్పదనాన్ని,ముఖ్యంగా తెలుగు వ్యావహారిక పదజాలం లోని గొప్పదనాన్ని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. అంతేగాక, కార్యాలయ ఉత్తర, ప్రత్యుత్తరాలు తెలుగులోనే జరపాలని,మాతృ భాషను గౌరవించాలని ఆకాంక్షించారు

EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY **AVULA VIJAYA BHASKARA REDDY** PRINTED AT **SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190**